ఈ వారం సరసం

# మనోయోగం

-తోగిళ లక్ష్మీనాయుడు

**మా** వారూ- నేనూ ఉద్యోగస్థులమవడంతో మాకు పనిమనిషి అవసరం తప్పనిసరి పరిస్థితైంది. ఈ మహా నగరంలో అద్దె యిల్లు సంపాదించడం ఎంత కష్టమో అంతకు రెండింతలు కష్టమైపోతుంది ఈ పనిమనిషిని వెదకడం!

మా వారు వాళ్ల కొలీగ్స్‌తోను... నేను మా కొలీగ్స్‌తోను చెప్పి పనిమనిషిని వెదికి పెట్టే బాధ్యత అప్పజెప్పాం!

ఆ రోజు ఆదివారం కావడంతో వంట పని-ఇంటి పనితో సతమతమవుతూ మా వారి స్నానపానాదుల ఏర్పాట్లు చూస్తూ ఆరున్నొక్క రాగాలతో ఇల్లదరగొడుతున్న పిల్లలను సముదాయించే ప్రయత్నంలో అష్టావధానం చేస్తున్న నేను గేటు దగ్గర చప్పుడవడంతో చప్పున తలెత్తి చూశాను.

ఎదురుగా... ఒకమ్మాయి వస్తూ కనిపించింది.

పొడవూ-పొట్టీ కాని చక్కటి విగ్రహం! చామనఛాయతో చూపరులనాకర్షించే అందం కంటె ఆకర్షణతో ఆ అమ్మాయి మిల మిల మెరిసిపోతోంది. పాదా చీరలో పేదతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అల్చిప్పల్లాంటి అంతంత కళ్ళకి దిద్దిన కాటుక చక్కగా వుంది. సన్నని నడుము...బిగుతైన వక్ష సంపద ఆడదాన్నైన నాకే ఆమె అందం చూస్తే అసూయ పుట్టింది.

"దండాలమ్మగారూ..."

ఆమె అందం అందలాల మీద ఉన్న నేను ఒక్కసారిగా ఉలిక్కిపడి 'ఏం కావాలన్నట్టు' చూశాను.

'సుగుణమ్మగారు పంపించారండీ...' అంది ఒక్కో అక్షరం కూడబలుక్కుంటూ. నాకు ఆ అమ్మాయి ఎవరో ఎందుకొచ్చిందో అర్థమైపోయింది. మా సుగుణకి మనసులోనే 'థాంక్స్' చెప్పకుని-

"రా కూర్చో..." అని కుర్చీ చూపించాను.

"ఫర్వాలేదమ్మగారూ..." అని ఒక పక్కనే ఒద్దికగా నిలబడింది.

ఆ అమ్మాయి వినయం చూస్తుంటే ముచ్చటేసింది.

ఎందుకంటే మన పత్రికల్లో పని మనుషుల మీద వస్తున్న కార్టూన్లు చూస్తుంటే నవ్వకంటే ముందు భయం వేస్తోంది. కానీ...ఈ అమ్మాయి- 'మీ ఇంట్లో కలర్ టి.వి., ఉంటే పనిచేస్తాను' 'ఐస్ వాటర్ తాగడానికి ఫ్రిజ్ వుండాలి' వంటి నిబంధనలు పెట్టే రకంలా లేదు.

చూడగానే సదాభిప్రాయం కలిగింది. ముఖం చూసుకునే వేళా విశేషమంటే ఇదేనేమో?!

"నీ పేరేమిటి?" అడిగాను

"సీతాలండి" చెప్పింది

"సీతాఫలంలా ఉన్నావ్..." అన్నాను. నా కామెంట్‌కి చిన్నగా నవ్వింది

"పెళ్ళయిందా?" అడిగాను

"అయిందండీ. మేనరికమండీ...ఆడెప్పుడూ తాక్కొని తిరుగుతుంటాడు. అమ్మ-తమ్ముడని ఎనకేసుకొస్తాది. మా అయ్య, ఆడూ కలిసి మందుకు పోతారండీ. అందుకు అయ్య ఆడ్ని ఎనకేసుకొస్తాడు. మాయమ్మ ఒక్కర్తే రెక్కల కష్టం మీద లాక్కొస్తుంది. ఏదో ఏన్నీళ్ళకి సన్నీళ్ల సాయంలా ఉంటాదని సుగుణమ్మగారు చెప్పగానే మీ ఇంట్లో పనికి రావడానికి ఒప్పకున్నానండీ!" తన జీవిత చిత్రాన్ని క్షణాల్లో నా ముందుంచింది.

సీతాల్ని చూడగానే ముందు అసూయ పుట్టింది. ఆమెతో మాట్లాడితే ముచ్చటేసింది. ఆమె కథ విన్నాక అభిమానం పుట్టుకొచ్చింది.

ఏదో... జోక్ చెపినట్టు-

పుణ్యం కొద్దీ పురుషులు-ప్రాప్తం కొద్దీ పని మనుషులు..నా ప్రాప్తం బాగుంది. సీతాలుని ఆ రోజే పనిలో జేరిపొమ్మన్నాను.

ఆఫీసుకెళ్లే హడావిడిలో ఉన్న మా వారికి సీతాలుని పరిచయం చేశాను. మా వారు "ఆ...ఆ" అని కాఫీ ముగించి ఒక్క అంగలో బయటపడ్డారు. ఆయనెప్పుడూ అంతే... ఎప్పుడూ కొంపలంటుకున్నట్టు ఆదివారంనాడు కూడా ఆఫీసులంటు... క్యాంపులంటూ తిరుగుతారు. పెళ్ళాం పిల్లలతో సరదాగా గడపాలనే ధ్యాసే వుండదు.

ఆ రోజంతా సీతాలుతో గడిపాను. సీతాలు అన్ని పనుల్లో ఆరితేరినదాన్లా చక చకా చేసి పారేసింది. కనీసం జీతం ఎంత అని కూడా అడక్కుండా పనిలో చేరింది.

అదే విషయం అడిగాను.

"మీరు పెద్దోళ్లు. పేదోళ్ల కష్టం ఉంచుకోరు కదా! మీకు ఎంతివ్వాలనిపిస్తే అంత ఇవ్వండి" అంది

మరొక్కమారు మా సుగుణకి మనసులో 'థాంక్స్' చెప్పకుని ఆమె జీతం, పని నిర్ణయించాను.

సీతాలు ఆనందంగా ఒప్పకుంది.

ఆ రోజు నుండి సీతాలు మా ఇంట్లో ఒక మనిషైపోయింది.

సీతాలు తన కష్టసుఖాలు నాతో చెప్పకునేది. నేను కూడా నాకు తెలియకుండానే నా విషయాలు సీతాలుకి చెప్పేదాన్ని. చిన్న పిల్లల దగ్గర చిల్లర మనుషుల దగ్గరా చనువుగా ఉండకూడదంటారు. నాకెందుకో సీతాలు దగ్గర ఏదీ దాచబుద్దెయ్యదు.

ఒకరోజు-

"అమ్మగారూ... మీ సొంత ఇసయాల్లో కలుగజేసుకుంటున్నానని అనుకోకండి. అయ్యగారు ఇంట్లో ఎప్పడూ కోపంగా ఉంటారు. ఎందుకు?" అంది.

చటుక్కున నాక్కోపం వచ్చిన మాట నిజం. కానీ.. ముందరకాళ్లకి

బంధం వేసిందిగా... అందుకే సర్దుకుని–

"ఆయనకి ఆఫీసు పని ఎక్కువ. వాళ్ల ఆఫీసుకి ఆయనే ఇన్‌ఛార్జి. ఆయన లేకపోతే ఆఫీసు నడవదు' అన్నట్టు చెప్పాను.

కానీ...సీతాలు అన్నదాంట్లో నిజం లేకపోలేదు. పెళ్లయింది మొదలు ఏదో మొక్కుబడిగా 'కలవడం' తప్పించి ఆశగా... ఆర్తిగా...ఆయన నన్ను అక్కున చేర్చుకున్న రోజులు వేళ్ళ మీద లెక్క పెట్టొచ్చు.

ఆయన నా అందాన్ని పొగుడుతూ ఆతృతగా నన్ను వాటేసుకోవాలని నా ఆశ! కానీ నెలలో సగం రోజులు క్యాంపులో వుండే మావారు... ఉన్న సగం రోజులు ఫ్రెండ్స్‌తో పార్టీలంటూ ... ఏ అర్ధరాత్రో అపరాత్రో ఇల్లు జేరడం...నా ఇష్టంతో ప్రమేయం లేకుండా తన కోరిక తీర్చుకుని పక్కకి తిరిగి గుర్రుపెట్టి నిద్రపోవడం.. ఇదీ ఆయన పద్ధతి.

ఆయన ఏనాడూ మురిపెంగా ముద్దు పెట్టుకోవడం ఎరుగని నేను ఆయన సహాయంతో ఇద్దరు బిడ్డల తల్లినయ్యాను. పెళ్ళాం పిల్లల తల్లి అయితే మొగుడికి మోజు తగ్గుతుందంటారు. నా భర్తకి నా మీద మొదట నుండీ మోజు లేదు. ఇక కొత్తగా తగ్గడానికేముంది?!

వడ్డించిన విస్తరిలాంటి నా జీవితంలో ఒకే ఒక్క వెలితి... నా భర్త అనే అతిథి

నేను కోరికలతో రగిలిపోతూ నా భర్త కోసం పరితపిస్తున్నప్పుడు ఆయన అందుబాటులో వుండరు. ఇంటి పనితో, ఆఫీసు పనితో విసిగి వేసారి హాయిగా నిద్రపోదామనుకునే సమయంలో నా భర్త 'విజృంభణ'తో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను.

అవన్నీ గుర్తుకు వస్తే 'నా జీవితం ఎంత నిస్సారంగా గడిచిందో కదా?' అని బాధనిపిస్తుంది.

ఇన్నాళ్లు ఆ బాధలన్నీ ఒక్కర్తెనే దిగమింగుకున్నాను. ఇప్పుడిప్పుడే సీతాలుతో పంచుకుంటున్నాను.

- రోజులు గడుస్తున్నాయి.

సీతాలు పూర్వంకంటే అందంగా తయారైంది. కండపట్టి పుష్టిగా వుంది. అప్పటి జాకెట్లు ఇప్పుడు చాలడం లేదు. నేనే కొత్త జాకెట్లు కుట్టించాను.

"ఏమే... సీతాలూ... రోజురోజుకీ లావెక్కుతున్నావ్! ఏం తింటున్నావ్?" ఒకరోజు ఉదయాన్నే మావారు సీతాలుతో హాస్యమాడారు.

"ఏం తిన్నా.... ఇంట్లోనే అయ్యగారూ... బయట ఎక్కడా కక్కుర్తిపడను" అని కిసుక్కున నవ్వింది.

నెలలో సగం రోజులు క్యాంపులోల బయటి తిళ్ళకి 'కక్కుర్తి' పడేవారు ఛటుక్కున పేపర్లో తలదూర్చారు.

నేను ముసిముసిగా నవ్వుకుంటూ వంటగదిలో దూరాను.

కాఫీతో బయటికొచ్చిన నాకు అక్కడ కనిపించిన దృశ్యం చూసి మనసు చివుక్కుమంది.

సీతాలు మోకాలివరకు చీర పైకెత్తి గిన్నెలు తోముతోంది. పైట ఒక పక్కకి తొలగి ఆమె స్తన భాగం అర్ధచంద్రాకారంలో బహిర్గతమైంది. చేతులు కదులుతుంటే ఆమె వక్షద్వయం అటు ఇటూ వూగుతోంది. ఇద్దరూ ఈ లోకంలో లేరు. ఒకరు 'ఇంటి'పనిలో, ఒకరు 'ఒంటి' పనిలో!

చిన్నగా దగ్గాను. మావారు సర్దుకున్నారు.

మా వారు ఆఫీసుకు బయలుదేరిన తర్వాత సీతాలుతో చెప్పాను.

'సీతాలూ... పనిచేసినప్పుడు 'ఒళ్ళు' దాచుకోకుండా పనిచెయ్యమంటారు. అంటే దానర్థం, పైట గాలికొదిలేసి చెయ్యమని కాదు.." అన్నాను.

"క్షమించండమ్మగారూ....."సీతాలు తలదించుకుని వెళ్ళిపోయింది.

అనవసరంగా చాలా పెద్ద పద ప్రయోగం చేశానేమో?! అనిపించింది పాపం.... సీతాలుకేం తెలుసు?! చదువు సంధ్యలేని అమయాకురాలు! అన్నీ ఉన్న మావారిని వదిలి పాపం అమాయకురాలిని బాధపెట్టాను. ఇంకెప్పుడూ సీతాలుని బాధపెట్టకూడదు. మనసులోనే అనుకుని ఆఫీసుకి బయలుదేరాను.

** ** **

మర్నాడు – సీతాలు మామూలుగానే పనిలోకి వచ్చింది. మావారు తన గదిలో తయారవుతున్నారు.

ఎందుకో – ఆరోజునుండ మావారిమీద సీతాలుమీద ఒక కన్ను వేయాలనిపించింది.

ఆరోజు సాయంత్రం ఇంటికి రాగానే మావారు చాలా హుషారుగా కన్పించారు. ఇల్లంతా నీట్‌గా సర్దివుంది. అన్ని పనులు పూర్తిచేసి ఉన్నాయి. సీతాలు జాడ కనిపించలేదు. నాకెందుకో మనసులో చిన్న అనుమాన బీజం పడింది. కొంపదీసి నేను లేని సమయం చూసి మావారు సీతాలుతో... ఆపై వూహించలేకపోయాను



ఆరోజు రాత్రి మావారు –

పడగ్గది శోభనం గదిగా మార్చేశారు. గదంతా ఇంటిమేట్ సెంట్ స్ప్రే చేశారు. మల్లెలు, మరువం కలిపి మంచానికి అలంకరించారు. గదంతా డిమ్‌లైట్ వ్యాపించి చక్కటి వాతావరణం అలముకొంది.

మా శోభనం రోజు తలపుకు రాసాగింది. అప్పటివరకు నా మనసుని అల్లకల్లోల పరుస్తున్న సీతాలు మాయమైంది. మావారు నన్ను అమాంతం ఎత్తుకుని బెడ్‌మీద పడేశారు. ఆయన ముద్దులతో ఉక్కిరిబిక్కిరవసాగాను. ఆయన వేళ్ళు నా శరీరంలో వివిధ ప్రదేశాలు స్పృశిస్తున్నాయి. జుట్టులో వేళ్ళు జొనిపి నెమ్మదిగా మెడభాగం మీదనుండి వీపుమీదుగా వచ్చి జాకెట్ హుక్స్ విప్పారు. ఆచ్ఛాదన లేని నా వక్షద్వయంతో చిన్నపిల్లలు బంతులాడుకున్నట్టు ఆడుకుని ఉదరభాగం మీద చుంబించారు.

తమకంతో ఆయన తలను నా వక్షస్థలానికి గట్టిగా అదుముకున్నాను. ఆయన మరింత విజృంభించి నా లంగా ముడి విప్పేశారు. ఆయన మగసిరికి దాసోహమన్నట్టు లంగా జారి ఆయన కాళ్ళముందు కుప్పలా కూలిపోయింది.

బీడువారిన భూమ్మీద తొలకరిజల్లు పడిన హాయి. దాహార్తితో ఎండిపోతున్న పుడమిని మేఘనాధుడు కరుణించి భోరున వర్షించి యుగాలనాటి దాహం తీర్చిన చక్కటి అనుభూతి!

ఎన్నాళ్ళకి? ఎన్నేళ్ళకి?!

మా వారిలో నవ మన్మధుడికి మనస్ఫూర్తిగా నమస్కరించి తనివితీరా ముద్దు పెట్టుకున్నాను. హాయిగా కళ్ళు మూతలు పడ్డాయి.

** ** **

"అమ్మగారూ.... అమ్మగారూ...."

సీతాలు పిలుపుకి మత్తుగా కళ్ళు తెరిచాను.

చాన్నాళ్ళ తర్వాత శోభనం అనుభూతి కలిగింది. నిజం మరి.... ఇద్దరిలో ఒకరినుండి ఉండే ఇష్టం కంటే ఇద్దరూ కలిసి సంతృప్తిగా... ఆనందంగా కలిసే ప్రతి కలయికా శోభనమే!

ఎందుకో ఆరోజు సీతాలుమీద అసూయ పుట్టలేదు. ఆనందంగా పలకరించి పనులన్నీ పురమాయించాను.

ఆరోజు మావారికి ఏ క్యాంపూలేదు. నాకు మాత్రం ఆఫీసు తప్పనిసరి!

ఆదరాబాదరాగా ఆఫీసుకు బయలుదేరాను. ఆఫీసులో కూర్చున్నాన్న మాటే గాని మనసంతా ఇంటిమీదే ఉంది. ఎంత మంచి మనిషైనా... వయసులో ఉన్న ఆడదాని ముందు భర్తని వదిలిరావడం తెలివితక్కువనిపించింది.

వెంటనే పర్మిషన్ పెట్టి ఇంటిముఖం పట్టాను.

నేను వెళ్ళేసరికి హాల్లోనుండి సన్నగా మాటలు వినిపిస్తున్నాయి.

అవి సీతాలు– మావారి మధ్య సంభాషణగా గ్రహించడానికి నాకెంతో సేపు పట్టలేదు. మనసులో అగ్ని పర్వతాలు బద్దలవుతుంటే కంట్లో నీరు ఉబికి వస్తుంటే... కోపాన్ని నిగ్రహించుకుని మాటలు వినసాగాను.

"సీతాలూ....ప్లీజ్ .... నన్ను ఒక్కసారి కరుణించవా?! నువ్వు నన్ను రోజూ...నీ చేష్టలతో పిచ్చెక్కించి వదులుతున్నావ్! ఆ తమకంలో మా ఆవిడ ఉండబట్టి సరిపోయింది. లేకపోతే నేనేమైపోవాలి? నీ పొందులేని జీవితం వ్యర్థం అనిపిస్తోంది. ఈ ఒక్కసారి కాదనకు... జీవితంలో నిన్ను ఇంకేం కోరను!"

ఆ అభ్యర్థన వింటుంటే మావారు సీతాలు కాళ్ళమీద పడే ఉంటారు.


"బాబుగారూ... అమ్మగారు నన్ను కన్నకూతురిలా చూసుకుంటున్నారు. అన్నీ ఉన్న అమ్మగార్కి మీనుండి 'సుఖం' లేదని... మిమ్మల్ని కావాలని రెచ్చగొట్టి తప్పించుకుంటున్నాను. ఈవిధంగానైనా మీరు అమ్మగారితో 'సుఖం'గా కాపురం చేస్తారని తప్పితే...దేవతలాంటి అమ్మగారికి అన్యాయం చేసే ఉద్దేశం లేదు.

సీతాలు అంటున్న ఒక్కోమాట మావారికి ఒక్కో కొరడా దెబ్బలా పడి ఉండాలి! ఎందుకంటే మావారిలానే నేను కూడా సీతాలుని అపార్థం చేసుకున్నాను కదా!


## సమర్థత, ఆకర్షణ, పనితనం వీటి మేటి కలయిక

# విజయ్

మిక్సీలు



అత్యంత ఆకర్షణీయంగా రూపొందించబడినవి. దీర్ఘకాలం మన్నే విధంగా నిర్మించబడినవి. అత్యుత్తమంగా తీర్చిదిద్దబడినవి. మీ ఇంటి వంట ఇంటికి మిక్సీలు. అంతేకాదు, మిగిలిన అన్ని చోట్లకి.

**VM - 80 డీలక్స్**

- 3 ఉపయోగకరమైన జార్స్
- దీర్ఘకాలిక మన్నికకు నైలాన్ కప్లర్
- 500 శక్తివంతమైన మోటారు
- సున్నితమైన పనులకు అదనపు బ్లేడ్లు
- దీర్ఘకాలపు మన్నికకి ఆటోకట్ ఆఫ్

**VM - 94**

- స్టెయిన్‌లెస్ స్టీల్ జాడీలు
- ఓవర్ లోడ్ స్విచ్ - మోటార్ మీద ఓవర్ లోడ్ తొలగించడానికి
- నైలాన్ కప్లర్ - అరిగిపోకుండా మరియు బీటలు పడకుండా ఉండడానికి
- లాకింగ్ - మిక్సీకి జాడీని కదలకుండా బిగించడానికి
- అనేక రకాల పనులకు

Vijay®

a friend of your family